విజ్ఞప్తి శతకము

Slno 297

13256

శ్రీరాములు.

శ్రీమేధాదక్షిణామూర్తిపరబ్రహ్మణేనమః

ఉ॥ శ్రీవరసాయకుఁ గిరిశుఁ • జిన్మయురూపు నజాదిదేవసం
భావితమూర్తి శంకరు ను • మారమణీహృదయాబ్జమిత్రు నా
నావృజినాచలస్వరుని • నాకధునీధరు శంభు మానిసం
సేవితపాదపీఠు శశి • శేఖరు నామదిసంస్మరించెదన్

సీ॥ సకలసంపత్సుఖ • చ్ఛలసస్యపుంజధా
రాళవర్షావేళ • ధూళిపాళ
తతకవిత్వాదివి • ద్యాదంభలాసికో
త్తాలనాటకశాల • ధూళిపాళ
పుణ్యోదయమచ్ఛద్మ • పురవైరికబళితా
ఖిలపాపక్ష్వేళ • ధూళిపాళ
యాచకదీనతా • వ్యాజశుష్కగహనో
ద్వేలదావజ్వాల • ధూళిపాళ
తాదృశగ్రామమందు మ • త్సద్మనామ
కము యథార్థాభిధానంబు • గంగవినగుచు
వెలయుచుండుదు శ్రీకల్వ • కొలను వేంక
టప్పయాఖ్యుండ బుధవిధే • యైకమతిని॥

మ॥ సశినధ్యానుఁడనౌచు నొక్కతఱి శ • శ్వద్దివ్యగాథాకథా
వశచేతోజనపూరితంబు భగవ • ద్వాసప్రతిష్ఠోత్సవా
దిశుభశ్రీభరితంబు ధీరనుతిసం • దీప్తంబునౌ మామక
శ్వశురగ్రామవరంబు బయ్యావరమి • చ్చన్ జేరి శీఘ్రంబునన్॥

సీ॥ స్నానసంధ్యాద్యను • ష్ఠానధౌరేయుండు
స్మార్తవిద్యాపరి • శ్రమనిపుణుఁడు
భక్తిసమర్చితా • భ్యాగతాతిథిపాళి
పుత్రికాపంచక • స్ఫుటకుటుంబి
సంగతాత్మోచిత • సంబంధబాంధవుం
డనవద్యసతతవ్ర • తానువర్తి

సంతత స్నేహిత • జ్ఞాతిసామంతుండు
ప్రాజ్ఞసంసేవాప • రాయణాత్ముఁ
డగుచు మను నెవ్వఁడట్టిభ • వ్యప్రచారి
భువనగిరి వేంకటప్పయ్య • భూమిదేవ
మౌళి మామామగారిస • ద్మంబునందు
నుల్లమలరఁ బ్రవేశించి • యుండుటయును॥ 4

సీ॥ మునికులాగ్రణియయి • తనరు కౌండిన్యసం
యమివరుం డెవనిగో • త్రాదికర్త
గణికవర్యుం డయి • గ్రాలు వేంకటరాజ
తజ్ఞుఁ డెవ్వని ప్రపి • తామహుండు
శిష్టాగ్రగణ్యుఁడౌ • శ్రీసుబ్బరాజాఖ్య
ధన్యుఁ డెవ్వాని పి • తామహుండు
భవ్యయశాలింగమాం • బయు వేంకటప్పయ్య
బల్లిదుం డెవ్వాని • తల్లిదండ్రు
లఖిలసుజనానుమతశీలు • డగు నృసింహ
యాఖ్యసచివేంద్రుఁ డెవ్వాని • కగ్రజాతుఁ
డట్టి బయ్యావరంపునా • గయ్యనామ
కప్రధానవరుండు స • త్కళలగురుఁడు॥ 5

సీ॥ అంచత్కళాకలా • పాకృతి నెవ్వాఁడు
సతతసర్వజ్ఞసం • శ్రయమునూను
ఘనమహాభోగయో • గస్ఫూర్తి నెవ్వాఁడు
విశ్వంభరాఖండ • విధృతిసల్పు
భూరిధరేంద్రాశ్ర • యారూఢి నెవ్వాఁడు
పరమహాబలదర్ప • పటిమనొప్పు
నెసఁగునహీనత • నెవ్వఁడాత్మీయాతి
విశ్రుతిగ్రామైక • విభుతనడుపు
వరుస నెవ్వఁడట్టి • పావనవ్యాహార
హారి యచ్యుతస్థి • తైకధాము

ఁడపహృతాశ్రితాప ♦ దాత్మార్తినాగప్ర
ధానమూర్తిసద్వి ♦ జానువర్తి॥ 6

క॥ అనుపమదయామరందము
కనుదమ్ములఁజెంగలింప ♦ గౌరవమతితో
ననువీక్షించి సుహృద్వర
యనయము నీకావ్యమహిమ ♦ మాత్మఁ మెదలున్ 7

సీ॥ ఆంధ్రీకరించితి ♦ వలరారసత్యనా
రాయణవ్రతకథ ♦ నతిమృదూక్తి
బ్రరచించితివి ముండ్ల ♦ పాటిశ్రీరామనా
ధయ్యానియుక్తిరా ♦ మాయణకృతి
భగవంతునకుసమ ♦ ర్పణమొనర్చితివార్య
తానన శతకరా ♦ జాష్టకంబు
భానుకన్యాకృష్ణ ♦ పరిణయగ్రంథంబు
గావించితీవలం ♦ కారసరణి
శ్రవణమాత్రాన్యబహుపద్య ♦ సంగ్రహణపు
నఃపఠనధారణాస్మృతి ♦ న్యస్తమతివి
యరయఁగల్వకొలను వేంక ♦ టప్పయకవి
కానజాలనునీసాటి ♦ కవులననుచు॥ 8

మ॥ ఇపుడేనిన్నుఁదలంచుచుంటిమది నా ♦ కిష్టంబుచేకూరఁగా
ఁగృపణత్వంబర రోయుతీవ వెసనం ♦ క్షిఁ జుట్టికొన్నట్టిలీ
విపుడేవచ్చితికంటి నొక్కశతకం ♦ బీగ్రామసంవాసికిన్
విపులశ్రద్ధఁ ఘటింపఁగోరెదను శ్రీ ♦ విశ్వేశ్వరస్వామికిన్॥ 9

మ॥ అనుచున్ బ్రార్థనఁ జేయ నేనును శివ ♦ ధ్యానైకపారాయణుం
డ నితండీశ్వరతత్పరుండు ననువే ♦ డ్కన్ జేయుమన్నట్టిదా
ధనదాప్తస్తుతి యింతకంటెను గృతా ♦ ర్థత్వంబు వేరున్న దే
యని మద్వాంఛ తదిచ్ఛఁ జేకురిచితిన్ ♦ హర్యస్త్ర విశ్వేశ్వరా॥ 10

ఇట్లు, విన్నవించు విబుధజన విధేయుఁడు-
కలవకొలను వేంకటప్పయ్య

శ్రీరాములు.

శ్రీమేధాదక్షిణామూర్తిపరబ్రహ్మణేనమః.

# విశ్వేశ్వరశతకము-

శా॥ శ్రీరాజద్ధిమభూధరేంద్రతనయా • చిత్తాబ్జసారంగ! పా
కారిస్తవ్యకథాకలాప! గజదై • త్యధ్వంస! భక్తావనో
దారప్రస్ఫుటధీవిశాల! జగదా • ధారా! దిశాంచద్యశో
వారా! బయ్యవరాఖ్యపూర్న్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా!॥ 1

మ॥ సిరిఁ జేకూర్చెదవంచు భక్తులు మహా • శిష్టాత్ములై యిష్టుని
దరివీడన్మనసొప్ప కేడ్తెర సదా • ధ్యానింతురా భూతికిఁ
దొరవీవయ్య మహానుభావుఁడవునీ • తో సాటిలేరయ్య స
ద్వరదా! బయ్యవరాఖ్యపూర్న్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 2

మ॥ గురుశుశ్రూషలొకించుకేని మదిగో • ర్కల్ ముట్టనే జేయలే
దెఱుఁగఁ గావ్యములున్పురాణములఁదం • డ్రీ! మూఁకవృత్తిన్భవ
త్కరుణాలబ్ధికినై నుతించివినతుల్ • గావించితిప్పట్ల స
ద్వరదా! బయ్యవరాఖ్య పూర్న్నిలయ దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 3

మ॥ విరచింతుఁ శతవృత్తముల్ మిగులఁ • విన్భక్తిమెంపారశం
కర! నీపద్యములందుఁదప్పులొకవం • కఁ గల్గలో నేమి? వం
కరగాఁ బారునదీనదంబులిలవే • డ్కఁ బూతమైగ్రాలవే
వరదా! బయ్యవరాఖ్యపూర్న్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 4

మ॥ సరసీజంబులు పంకమందలరెఁ జం • చల్లీల రాకానిశా
కరబింబంబున నైల్యమొప్పెశుకకం • ఖాఱుండనంగస్థితి
స్ఫురలెఁ దద్విధి నీకృతిన్నెరసులు • న్నఁ లోటువాటిల్లునే?
వరదా! బయ్యవరాఖ్యపూర్న్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా!॥ 5

మ॥ పరమంబైన భవన్మహామహిమఁజె • ప్పన్బుష్పదంతుండగా
ను రమేశప్రియ! నన్నుఁబ్రోచుటకుని • న్నుం వేఁడుకొందుం గృపా
కర! మచ్ఛక్తికొలందిఁబద్యశతముం • గల్పించి పూజించెదం
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా!॥ 6

మ॥ అరవిందాసనశక్రముఖ్యులు త్వదీ • యాకారముం గాంచనే
రరుగా నీచుఁడ దుష్టమానసుఁడఁ బ్రా • రభ్యకు యోపాయమె
వ్వరుసం నాకిట వేద్యమౌనుఁబిదియె • వ్వారిం దగం గోరుదుం
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 7

మ॥ కరుగన్నేరదునీదుమానసము • హా! గ్రావంబొ లేకున్న దు
ష్కరవజ్రంబొ మరేమిటో తెలియం • గానేర నీపట్ల స
త్వరతం బ్రోచుటకీవిచారము జగ • త్ప్రాణాశ్యలంకార! స
ద్వరదా బయ్యవరాఖ్యపూర్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 8

మ॥ నరుఁడై పుట్టుటరోత పుట్టినను జ్ఞా • నవ్యక్తినీపాదపం
కరుహాసక్తియు లేమిరోత తెలియం • గా లేర హా! యీపున
స్సరణుల్ దాటుటయెట్లు నీకె తెలియుం • స్వామీ! కృపం జూడవే
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా!॥ 9

మ॥ సిరులంగొంది స్వకీయజీవనమువా • సిం జేయలేకట్లుకొ
క్రూరబుద్ధిం బెఱవారివిత్తమునకై • కేల్సాచియాచించి నీ
వరమంత్రార్థము నెఱుంగ లేక జనులై • ప్రాల్మాలివర్తింతురో
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 10

మ॥ అరెమార్గ!పదాపదాయరుచుఁగీ • నాశానుజీవాళికిం
ధరకుం ద్రాఁకుదగిల్చియీహ్వఁగ నెదం • దబ్బిబ్బుపాటొందుగా
కరహీం ద్వచ్చరణాబ్జసేవ సలరం • గాఁజేయఁడేమందునో
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 11

మ॥ హరయంచుం దలపోతునొక్కతరినా • హా కాదు వేరొక్కఁడే
హరనీకన్యుఁడు విష్ణువుండునని మి • థ్యాజ్ఞానులై యుట్టికె
క్కరుస్వర్గంబున కెక్కనేరరు దురా • కాంక్షం బ్రవర్తింతురో
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 12

మ॥ అరయన్ ద్వైతమటంచుఁ గొందఱు విశి ♦ ష్టాద్వైతమంచుఁ గొం
దఱు నద్వైతమటంచు భేదములఁ గొం ♦ దఱ్ వాగుచుర్ గానియొ
క్కరుఁడున్ నిశ్చలవృత్తి నీవిమల ప ♦ త్కంజాతముల్ గొల్వరో
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 13

మ॥ తిరుగన్ మైబలమున్న యప్డె నినుఁబ ♦ త్రిన్ వేడిన్ న మేలు కు
మ్మరిసారెంబలె నొప్పు కాలమును న ♦ మ్మన్వచ్చునే యేరికిన్
గొరగా నెప్పటికీశరీరములు నీ ♦ కున్ జేతుజోహారులో
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 14

మ॥ స్థిరముల్ గావు శరీరముల్ హుతవహుఁ ♦ జేరున్ ధనంబన్నత
స్కరగపాతుల్ హరియించు కన్నకొడుకుల్ ♦ సవ్యాపసవ్యక్రియో
త్తరులై గాల్తురన్ని మిథ్యలె సుమీ ♦ త్వద్భక్తియే దక్కు స
ద్వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 15

మ॥ వరుసన్ మూఢతఁ గొన్ని నాళ్లు తరుణీ ♦ వ్యాసక్తిఁ గొన్నాళ్లు దు
స్తరవిత్తస్పృహఁ గొన్ని నాళ్లు తనుయా ♦ త్రన్ బుత్తురిమ్మాన్విశ్క స
చరణాంభోరుహ సేవఁ జేయరు వృథా ♦ జన్మల్ గదా మానవుల్
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 16

మ॥ వరహారాంబరముల్ మహామణులు దీ ♦ ర్ఘఘోటకశ్రేణులున్
గరులున్ గాల్బలముల్ సతీసుతులు భ ♦ క్ష్యవ్రాతశాకాన్నముల్
నరులార్జించి భుజించినప్పటికి దా ♦ నన్ లేను మోక్షంబు స
ద్వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 17

మ॥ స్థిరబుద్ధిన్ భవదంఘ్రిసంస్మరణభ ♦ క్తిన్ సల్పుటల్ మోక్షత
త్పరులై మీరు నిరాకృతిన్ గనిమదిన్ ♦ ధ్యానించుటల్ మీసుహృ
ద్వరసాంగత్యము దాత్మతాగరిమలం ♦ తంబందు మేల్ గూరుచున్
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 18

మ॥ హరులన్ గోరు నొకండు దివ్యతరగం ♦ ధాస్యంబు స్రక్చందనో
త్కరమున్ గోరు నొకండు భూషలు లస ♦ త్కాంతాకుమారార్థముల్
నెఱిగాంక్షించు నొకండ వేటికి సుమా ♦ నీపాపదే చాలదా
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 19

మ॥ హరులన్ గోరిననీయలేవుగద నీ ♦ కాబోతువాహంబు భో
జ్యరసాన్నంబులుమాకొసంగుదువె భి ♦ క్షావృత్తి వాసివు దు
ష్కరమా కోరిక లెవ్వి గోర! పరమే ♦ కాంక్షించితిప్పట్లన
ద్వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా ॥20

మ॥ ధరణీభారమునిర్వహించునొకఁడు ♦ దృఢభక్తిభూమీశుకిం
కరుఁడై గ్రాలునొకండు సంతతము భి ♦ క్షావృత్తి జీవించునొ
క్కరుఁడక్షతవ్యాధులన్ జరించుటకుర ♦ క్షాకర్తవీవేగదా
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 21

మ॥ అరయన్ సూనమునందుసౌరభము జ ♦ హ్వాగ్రంబునన్ వాక్పరం
పర దార్వంతరమందువహ్నికిరశిన్ ♦ భాస్వత్ప్రపంచంబునన్
బరిపూర్ణంబుగఁ గ్రాలుచుందువు ప్రసిన్ ♦ భావింపశక్యుండ నే
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 22

మ॥ ధరణిన్ జర్మపువిగ్రహంబులను సూ ♦ త్రంబద్ధగీలించి వే
సరకాడించినసూత్రధారువలె వి ♦ శ్వంబెల్లసృష్టించుచున్
బరతంబెంచుచుఁ గూల్చుచుందు ప్రభవ ♦ ద్భావంబుచిత్రంబహా
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా 23

మ॥ పరిశీలించికృపామతిన్ మనుప నీ ♦ భారంబు ముమ్మాటికీ
శ్వర నామానసమందుఁ గోరితిని నా ♦ సంరక్షణల్ సేయగా
భరమేనీకు శలాంటపుంజము విభా ♦ స్వద్వల్లికిన్ భారమా
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 24

మ॥ గరుసానింద్రియపంచకంబనెడువాం ♦ గల్ డాసి ప్రాగ్జన్మవి
స్మరితాంహాసివిడాంధకారచరులై ♦ జ్ఞానచ్ఛలద్రవ్యత
స్కరితన్ సత్పదరెట్లుబాసెదభవ ♦ త్సాహాయ్యమొప్పారమిన్
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 25

మ॥ అరిషడ్వర్గముతస్కరుల్ ప్రకృతిసా ♦ హాయ్యైకసంచారిభా
స్వరవిజ్ఞానము విత్త మట్టిధనమున్ ♦ వాంఛించిగొంపోవనే
సరణిన్ వీలగు శిక్షఁ జేయుటకుమే ♦ జస్ట్రీటువీవుండఁగా
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 26

మ॥ పరమాత్మా! మకుదాత్తిహృద్గుహావల ♦ త్పంచేంద్రియవ్యాజత
స్కరులత్యంతకుచేష్టులై ననుసదా ♦ గాసిల్లజేయన్ దొడం
గిరి తద్దండనమాచరింపఁగ వెసన్ ♦ గేల్మోడ్చెదన్ నీకు నో
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 27

మ॥ గురుభక్తిన్ జపముల్ పొనర్చుటకునా ♦ కున్ శక్తి లేదయ్యము
ష్కరుఁడన్ పాపపరాయణుండనుదురా ♦ చారుండ క్రూరుండ పా
మరుఁడన్ నన్నెటు బేర్మి బ్రోచెదవొ ము ♦ మ్మారి వేడికొంటి నో
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 28

మ॥ కరుణాభావమభావమయ్యె నికనా ♦ కాచెప్పెదీ సుద్ధులీ
తరిన బ్రోవకయున్న నీబిరుదు గో ♦ తన్ గూలిన న్లోదలం
తురు లోకుల్ గ్రహియించుకొమ్మి పుడు నీ ♦ త్తో నాకు వాదేల నో
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 29

మ॥ విరసోక్తుల్ బచరించితం చుమదిలో ♦ వేమారు చర్చింపబో
కుర నీభక్తులకీస్వభావము గదా ♦ క్రూరుండు మ్రానుపండ్లకే
శ్వైరరుపవ్వాడె శిలాపరంపరలఁ ద ♦ ద్దివ్యత్ఫలాం పేటు చే
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 30

మ॥ నరులున్ దామొకగోతి ద్రవ్వకొనిదా ♦ నన్ బడ్డచందాన దు
ర్భరమాయావృతసంస్మృతిన్ బడిముహుః ♦ పాపాత్ములై నిన్ను గొ
ల్వరు నీభక్తుల గేలిసేయుదురు నీ! ♦ వాకేల జన్మించిరో
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 31

మ॥ నరుఁడీదేహముఁగాంచి శాశ్వతమిదే ♦ నాకంచు నూహించుట
చ్చెరువిమ్మేను పురీషమాంసరుధిరా ♦ స్థివ్రాతసంపూర్తితో
భరితంబస్థిరమంచుఁ దల్పక వృథా ♦ భావంబునన్ బుచ్చునో
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 32

మ॥ పరిమృష్టాసతంబు భాస్వరపర ♦ బ్రహ్మంబు నిత్యంబు న
శ్వరమీదేహమటంచు నాత్మవనితా ♦ సంబంధమున్ పుత్రపౌ
త్రరమాధిక్యత లెల్ల వ్యర్థము చుమ్మ ♦ దానిన్ను సేవించుగా
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే వస్తుత్యవిశ్వేశ్వరా॥ 33

మ॥ పరగన్ ద్వాత్రింశత్కలాలకించనిశ్రుతి • ద్వంద్వంబు పెన్గొండగ
హ్వారముల్ నీపదపద్మపూజలను జే • యన్ జాలకున్నట్టియా
కరముల్ దుఃఖకరంబులంచనిమహా • గ్రంథంబులన్ వింటినో
వరదా! బయ్యవరాఖ్య పూర్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 34

మ॥ హర యుష్మత్కరుణాకటాక్షమునునా • యందుంచి రక్షించినన్
ధరవిశ్వంభరమిత్రుడన్న నుచిత • ధ్వంబార్థరక్త్యైకత
త్వరచిత్తుండనటంచు బల్కుటయథా • ర్థంబంచు భావించెదన్
వరదా! బయ్యవరాఖ్య పూర్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 35

మ॥ హరయుష్మత్కరుణాకటాక్షమది శూ • న్యంబైనచో భర్మభూ
ధర మేరుత్కృణమా విరించి జనుడౌ • దంతానశారాతికు
స్ఫూరవత్ వార్ధితుషారబిందువగు నీ • కున్ సాటివేరెవ్వరో
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 36

మ॥ మరితారక్ష్యవవానలంబు యనురా • ద్ధూతాభ్రజంఝానిలం
బరిషడ్వర్గముఖాద్రిఘోరభిదురం • బాపత్తమఃపుంజభా
స్కర తేజంబు భవత్ప్రభావములను • స్సాధ్యంబు వర్ణింపగా
వరదా! బయ్యవరాఖ్యపూర్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 37

మ॥ ధరపీఠంబు విశేషమంబరము నే • త్రంబుల్ శశాంకాగ్నిభా
స్కరు లభ్రంబు కచంబు తారకలు పు • ష్పశ్రేణి పాతాళమే
చరణద్వంద్వముగా జగన్మయవికా • సస్ఫూర్తి జెన్నొందితే
వరదా! బయ్యవరాఖ్య పూర్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 38

మ॥ హర శంభో పరమేశ్వరా త్రిణయనా • వ్యాసాదిమౌనీశ్వరే
శ్వర భక్తావనశీల శూలధర కిం • జాతారికోటీర శం
బర దైత్యారినిషూదనా ప్రబలపా • పధ్వంసరక్షింపుమో
వరదా! బయ్యవరాఖ్య పూర్నిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 39

మ॥ పరికింపన్ భవదీయవృత్తములు జె • ప్పన్ నాకు సిగ్గయ్యెడున్
శిరమందేరు శరీరమందు చెలువల్ • శ్రీకంఠమే గాక చి

చ్ఛరకన్నుఁ గళమందు పుర్రె లహాహా ◆ చర్మంబచిత్రాంబరా
వరదా! బయ్యావరాఖ్య పూర్ణిలయ! దే ◆ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 40

మ॥ పరపక్షంబులునీయెడన్ గలవు జె ◆ ప్పన్ నేర్తు నొక్కింత భూ
వరులన్ జేతుపురందరన్ విపినసం ◆ వాసాఢ్యులన్ జేతుగా
స్థిర దేవాగ్రణివైన నీవిటుల బూ ◆ న్పన్ జెల్లునే ధారుణిన్
వరదా! బయ్యావరాఖ్య పూర్ణిలయ! దే ◆ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 41

మ॥ చిరకాలంబును నాదుగర్భమున వా ◆ సిన్ నిల్వుమాయంటి నా
భరియింపంగనశక్యమైన విషమున్ ◆ భక్షింపుమంచంటి నా
కరమున్ నెత్తినబెట్టబోతిన పరా ◆ కామున్మురక్షింపుమో
వరదా! బయ్యావరాఖ్య పూర్ణిలయ! దే ◆ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 42

మ॥ సెరగుల్ద్రోచి భవత్పదాబ్జములు సం ◆ సేవించు బుద్ధిన్ నిరం
తర కారుణ్యముచే నొసంగియును స ◆ త్తామాత్రమైయొప్ప నీ
పరమైక్యానుభవంబుగూర్చి భవ ◆ ద్భక్తున్ ననున్ బ్రోవరా
వరదా! బయ్యావరాఖ్య పూర్ణిలయ! దే ◆ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 43

మ॥ ధరణిన్ బెబ్బులిగాంచి పేరవము వా ◆ తల్ బెట్టుకున్నట్లు నీ
వరభక్తావళిబోలె తావకమహ ◆ త్వంబున్ బ్రశంసింప నా
తరమా పామరునన్ను నేవిధమునన్ ◆ ధన్యాత్మునిం జేసెదో
వరదా! బయ్యావరాఖ్య పూర్ణిలయ! దే ◆ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 44

మ॥ మరివిత్తార్జనులెందఱోగలరు స ◆ మ్యక్ప్రాభవుల్ భూపురం
దరులీకాలము నెందఱోగలరు వి ◆ ద్యల్ నేర్చువారెందఱెం
దఱోయున్నారు మృగాదులట్ల శివనీ ◆ తత్వంబు వర్ణింపరే
వరదా! బయ్యావరాఖ్య పూర్ణిలయ! దే ◆ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 45

మ॥ స్థిరచిత్తంబువహించి నీచరణరా ◆ జీవంబులే గొల్తు చి
ల్లర దైవంబుల వేడ వేడుకొనినన్ ◆ లాభంబు లేదయ్యయు
ర్వర సేవింపక నూసరోర్విదునినన్ ◆ బాటిల్లునే లాభమున్
వరదా! బయ్యావరాఖ్య పూర్ణిలయ! దే ◆ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 64

మ॥ సరవిన్ మీకరుణావిశేషమును ని ♦ చ్చల్ జూపినట్లైన మె
త్తురు నీచెంగటికేగుదెంతురు సదా ♦ తోల్కారునందీవసుం
ధరపై పచ్చికయున్నవేళ పశువుల్ ♦ దామేగుచందంబునన్
వరదా! బయ్యవరాఖ్య పూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 47

మ॥ పరమానందము నీమహామహిమ జె ♦ ప్పందివ్యులే చాలరీ
నరులా చెప్పెడువారు జిత్రముగదా ♦ నానాస్వరూపంబులీ
ధరణిన్ దాల్చవె రత్నజాలముల మ ♦ ధ్యన్ గ్రాలు సూత్రంబనన్
వరదా! బయ్యవరాఖ్య పూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 48

మ॥ ధరపానీయములగ్ని మారుతములున్ ♦ ధాత్ర్యభ్రశైలంబులా
శరముఖ్యుల్ రవిచంద్రతారకలు శ ♦ శ్వద్వృక్షజాలంబులీ
శ్వరనీరూపమటంచు మ్రొక్కుదు మనో ♦ వాక్కాయకర్మంబులన్
వరదాబయ్యవరాఖ్య పూర్నిలయ దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 49

మ॥ హరయుష్మద్దరహాసమాత్రమున భ ♦ వ్యాకాశభూమ్యాదిభూ
తరటత్పద్మభవాండముల్ గలుగు నే ♦ తత్వద్దయాపాంగమీ
ధరయొందెప్పుడు నిల్వకుండుదునా త ♦ త్సర్వంబు నాశంబగున్
వరదా! బయ్యవరాఖ్య పూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 50

మ॥ స్మరసంహారక! నీమహత్వమిల సా ♦ మాన్యంబె వర్ణింప నా
సరసీజాతభవుండు కేశవుఁడు త్వ ♦ త్పాదంబులంగాంచ సం
చరణల్ జేసి కనంగలేక వెదుకన్ ♦ జాలించి గీర్తించిరా
వరదా! బయ్యవరాఖ్య పూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 51

మ॥ కరమొప్పన్ నినుగొల్వలేని జను లి ♦ క్కాలంబునన్ దుర్జనో
త్కరులన్ గొల్చుట కిచ్చగించుదురిసీ ♦ కష్టాత్మలేకాని సూ
కరబృందములు మెచ్చునే విమల స ♦ ద్గంధానులేపంబులన్
వరదా! బయ్యవరాఖ్య పూర్నిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 52

మ॥ చిరభక్తిన్ దలక్రిందుగాఁ దపములన్ ♦ జేయంగనేజూడు భా
స్వరమాహాత్వమ నీతివాక్యములు శ ♦ శ్వచ్ఛ్రిద్ధనాశాపరం

పరలేనట్టి గురూత్తముం గొలిచి సం ♦ పాదింప ధన్యుండగుం
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 53

మ॥ సిరివిద్యాభ్యసనంబు జేసిన మహా ♦ నిష్ఠాగరిష్ఠాత్ములై
న విరంపాదులు మానుకున్న శివని ♦ నామంబెదం బ్రత్యహం
బరలేకం స్మరియింపలాభమగు కా ♦ దా వారిప్రారబ్ధమో
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 54

మ॥ స్థిరబుద్ధిం విషయాదులం గెలిచి రా ♦ శీభూతమైనట్టి చి
చ్ఛరతాపత్రయముల్ త్యజించి మనముం ♦ సాంబా! భవత్పాదపం
కరుహాసక్తి నటించువాని జనియే ♦ తన్మచక్రమందాఖ్యమా
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 55

మ॥ సరవిం స్వోదరపూరణక్రియకు బి ♦ చ్చంబెత్తదక్కేమి గ
హ్వరముల్ వేశ్మ్యములట్ల జేకొనిన చా ♦ నవ్వచ్చులో కేమిశం
కర! రారాజులగొల్తురీనరులు సి ♦ గ్గా వారికేమందునో
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 56

మ॥ నరహత్యల్ పొనరించువారలకు భూ ♦ నాథాధిపత్యంబు త
స్కరతల్ జేసెడువారికష్టములు శు ♦ ష్కాలాపులౌ వారికిం
గురుసౌధంబులు గూర్తువౌర నిజభ ♦ క్తుల్ వేడ మాటాడవో
వరదాబయ్యవరాఖ్య పూర్ణిలయ దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 57

మ॥ కరమొప్పం నరులెంత ద్రవ్యమును ల ♦ క్షల్ కోటులార్జించినం
మరలన్గూరుపమానరక్తిగతి యు ♦ ష్మచ్చింతనం ద్విష్టినాం
దరువిజ్ఞల్ తదమేయచింతన మ ♦ హత్వంబెన్న నెంతౌగదా
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 58

మ॥ కొలతెల్విం సృజియించితో మొదటనా ♦ కుం దానిసేనమ్మిబు
త్తటిబల్ బుద్ధనునమ్మి యేటబహు చి ♦ త్తభ్రాంతుగీలింనిరం
తరసంసారపయోనిధిన్బడితి నా ♦ తప్పేమిరక్షింపుమో
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 59

మ॥ మొరనాలింతువటంచు నింతవరకే ♦ మోమోటముః లేక య
క్కరకుఁ రాని ప్రసంగమేనుడివితిఁ ♦ గంజారిధాకీనసుం
ధరలోఁ బిడ్డలుపోరుబెట్టినను మా ♦ తల్ దుగ్ధమిత్తుర్గదా
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 60

మ॥ ధరణీచక్రతలంబశేష ముపధా ♦ ధారానుపూర్వంబుగా
గరహిఁ బట్టముగట్టుమంచసినినుఁ ♦ గాంక్షింపఁగాలేదు పు
స్తరసంసారపయోధిదాటుటకు పో ♦ తంబీవుగానుండుమో
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 61

మ॥ దొర! నీముద్ధుమొగంబు నాకిపుడు దో ♦ డ్తోఁ జూపుమంచుంటిద
బ్బరలేదయ్య నినుఁ విశేషముగనే ♦ బాధింపలేదయ్యక
బుఁరచేలాభరణాంబరాదులిడనిఁ ♦ భూషింపలేదయ్య స
ద్వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 62

మ॥ కురియంగావలెనంచు వర్షములు ♦ లోకుల్ గోర వర్షింప వ
క్కరలేనప్డు జగత్రయంబవియు ని ♦ క్కంబోలి వర్షించు న
ట్లరయఁ బ్రోవుమటన్న బ్రోవ విదియే ♦ మయ్యామహాశ్చర్యమా
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 63

మ॥ పరిశుభ్రంబగు నీదునామముమెద సం ♦ భావించి గీర్తించి తీ
వరకే నామొరరిత్రబుచ్చుకొ కృపా ♦ వారాశి! నన్బాలముం
పరలేకున్నను నీలముంపరభవ ♦ త్పాదంబులఁ నమ్మితిఁ
వరదా బయ్యవరాఖ్య పూర్ణిలయ దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 64

మ॥ పరమేశా! మముబ్రోవ భారము కృపా ♦ స్వాంతుండవీవంచు కొం
డఱు నిన్నుఁ భజియించినారనుచు నా ♦ త్మఁ నమ్మిదేవానిరం
తరముఁ ధ్యానమొనర్చుచుంటి నిక సం ♦ త్రాణింపరావయ్య స
ద్వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 65

మ॥ పరమప్రీతి భవత్పదాబ్జమును సం ♦ భావించి చూడంగ నీ
పౌరబుద్ధిఁ విడనాడనైతివిర నా ♦ పూర్వార్జితంబానమ

స్ఫురణల్ జేసిన కాలదన్నుదురె లో • కంబందు నెవ్వారలే
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 66

మ॥ ధరనే నెన్ని భవమ్ములెత్తితినొ యా • త్మజ్ఞానముల్ లేక దు
ష్కరకర్మంబుల నెన్ని చేసితినొ రా • గారాగ నిజన్మమో
హర! యుష్మద్దయ చేతఁ గల్గెనిఁక న • య్యా! మోక్షమీయంగదే
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 67

మ॥ పరమాత్మా దయసేయవయ్య విమలప్రజ్ఞానముల్ సత్సభాం
తర ధీరార్పితమైన దీవన మ • హత్వస్ఫూర్తి సాంద్రాశువా
క్యరసాకీర్ణ కవిత్వదార్ఢ్యము త్వదే • కధ్యానతాత్పర్యముల్
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 68

మ॥ పరమేశా! భవదుద్భవస్థితికి స • త్ప్రామాణ్యమామ్నాయమం
దురు విద్వాంసులు చేర్మి తత్పఠనమెం • తో కష్టమంచిప్పుడ
బ్బరవిద్దెల్ గడియించి నిన్ను గనరె • ప్పట్ల న్మహామూర్ఖులై
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 69

మ॥ హరతత్త్వద్భక్తివిహీనులే కపటవే • దాంతార్థముల్ నేర్చి పా
మరమర్త్యాళికి నిష్టమౌనటులనే • మంబొప్పగా జెప్పుచుం
దురు విత్తేమరిముందు చెట్టులకు కా • దూ చెల్లముందంచు స
ద్వరదా బయ్యవరాఖ్య పూర్ణిలయ దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 70

మ॥ మరిమర్యాదలు పుష్కరప్రసవసా • మ్యంబాయెదాతృత్వమా
యరయన్ శుక్తినిగాంచి వెండియనుకొన్నట్లు ఘృవంబయ్యె శం
కరత్వద్భక్తియటన్న మూలబడె దు • ష్కాలంబిదే కాద స
ద్వరదా బయ్యవరాఖ్య పూర్ణిలయ దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 71

మ॥ పరముల్ ద్రవ్యవిహీనులై రిభువిలు • బ్ధశ్రేష్ఠులే భాగ్యవ
త్తరులై రింగితమెల్ల నేటగలిసెన్ • దర్శింపగా గాశివి
శ్వరులూరూరఁగలారు యోగ్యులప్రభా • వం బెట్లు భాసిల్లునో
వరదా బయ్యవరాఖ్య పూర్ణిలయ దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 72

మ॥ ధరణీభృద్ధ్వజాని నిన్నెలుతు చే • తః ప్రీతిఁ గొండంత దే
వరకున్ గొండకొలంది బత్తియిడదే • వా రెవ్వరో పంగలా
రు రసన్ భక్తి జెలంగ నంజలినొన • ర్తున్ నీకు ముమ్మాటికిన్
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే • వస్తుత్య విశ్వేశ్వరా॥ 73

మ॥ కరయుగ్మంబులు మోడ్చి వేఁడెద ను మా • కాంతామనోధీశ ఓం
హారయంచాత్మ భజించి మ్రొక్కెద మది • య్యాభీష్టముల్ దీర్చి భా
స్వరనిర్వాణము సంగు నాకదియె చాల్ • చాలంటి ముమ్మాటికిన్
వరదా బయ్యవరాఖ్య పూర్ణిలయ దే • వస్తుత్య విశ్వేశ్వరా॥ 74

మ॥ కరుణాహీనుఁడు నీనృశంసుఁడనుచున్ • గా నీసరే కాముకా
దరయన్ బ్రోవ ననర్హుఁడీతని నన్ • నాకేమి లోపంబు మీ
రు ధృషన్ గాలును బట్టి యీడిచిన నూ • రుం బట్టి వ్రేలాడెదన్
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే • వస్తుత్య విశ్వేశ్వరా॥ 75

మ॥ మొరనాలింపవిదేమి కర్మము సరే • పోపోర కన్గొంటి నీ
వ రజస్సత్త్వతమస్స్వరూపివనుచున్ • భావించితిన్ శిష్టపా
త్ర సృష్టిస్థితి నాశకారివనుచున్ • గానన్ నినున్ వేఁడితిన్
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే • వస్తుత్య విశ్వేశ్వరా॥ 76

మ॥ భరియింపన్ హరియింపఁ గర్తవు మహా • బ్రహ్మాండభాండంబులన్
వరుసన్ నింపినవాఁడవయ్యు మనుసం • భాలించు టల్ మానితే
వె రసన్నే విభు నాశ్రయించెదము నీ • వే మాకు దిక్కంటిమో
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే • వస్తుత్య విశ్వేశ్వరా॥ 77

మ॥ అరయన్ నేనన నీవె నీవనిన నే • నాభేద మొక్కింత లే
దుర నీవంతట నిండియుందువిల నీ • తోనున్న దీధాత్రి పా
మరబృందంబుల కెట్లు వేద్యమగు బ్రహ్మజ్ఞానికిన్ ప్రద్యమా
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ దే • వస్తుత్య విశ్వేశ్వరా॥ 78

మ॥ నరులున్ బిట్టడవిన్ వసించి బలువ • న్యాహారముల్ మెక్కి సం
చరణాసక్తి మనంగ వచ్చు హరిబు • ఖవ్యాఘ్రసత్త్వౌఘ ఘో

దరికోర్కుల్ సమకూర్చి సూనృతవచో ♦ దాతృత్వముః నిల్పితో
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 92

మ॥ వరపంచాక్షరిమంత్ర రాజమభవా ♦ వాంఛించువారెల్ల మీ
కరుణాపాత్రులటంచు మానిపతి వ ♦ క్కాణించి మున్నారకాం
తరసంచారులబంచె ముక్తికి భవ ♦ న్నామంబు సామాన్యమే
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 93

మ॥ దురితాత్ముండగు రాజొకండు మును నెం ♦ తో వేడ్కతో నొక్కపం
కరుహాక్షిఁ గ్రమియింపఁ దద్రతమహా ♦ ఘుం బార నీదివ్యభూ
తిరహిం వాఁడు మెయిఁ ధరించు కతనఁ ♦ దివ్యత్పదంబీయవే
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 94

మ॥ కరలబ్ధేణుఁడవయ్యు దంభశబరా ♦ కారంబుచే శిబ్యధీ
శ్వరుశీర్షస్థితమాంసముఁ గొని భవ ♦ త్సాయుజ్యముఁ జెందఁగా
వరలింగాకృతి వానికిచ్చితివి దే ♦ వా చిత్రమౌ నీకథల్
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 95

మ॥ సరవిఁ గొఘ్నుఁ బసాదదృష్టిఁ గనవే ♦ చర్చింపఁగా తీర్థప
త్నిరతున్ బ్రోవవె దానవాధముల నెం ♦ తే వేడ్క మన్నింపవే
కరుణావార్ధి మదార్తిబాపఁ దడయం ♦ గానేల రక్షింపుమో
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 96

మ॥ గురుఁడీవె జనకుండవీవె సుమి నా ♦ కుఁ బంధువర్గంబు సో
దరవర్గంబును మిత్రవర్గము ననం ♦ తా నీవెయంచుఁ హృదం
తరమందెప్డు దలంతునయ్య యమబా ♦ ధల్ సిమ్మి రక్షింపుమో
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 97

మ॥ కరువన్నగడుఁ దల్లడిల్లు క్షుధకై ♦ క్కాలంబునందోర్వదె
ప్డ రవిద్యోతమును న్సహింపదకటా ♦ భూతేశ నీహారసం
కరశైత్యంబునకొప్ప దీతనువుభ ♦ క్తత్రాణ పోషింపుమో
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే ♦ వస్తుత్యవిశ్వేశ్వరా॥ 98

మ॥ నరవాహుండన నీసఖుండు వివిధా • మ్నాయంబులే నీకు మ
న్దిరముల్ పంకజగర్భముఖ్య దివిజుల్ • నీబంధుర స్తోత్రసం
భరితాస్యుల్ సరిసీకెవండు సరిపో • ల్పన్ నీకునీవేకదా
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 99

మ॥ సరవిన్ జూపుదువార నీమహిమ భా • స్వద్బ్రహ్మజిజ్ఞాసయో
గరహస్యప్రథితానుషంగులకు మో • క్షుంబోలి సిద్ధించు నా
తరమా తాదృశయోగినాటకు నినున్ • ధ్యానించెదన్ బ్రోపుమో
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 100

మ॥ వరునిన్ బాసి భుజంగవల్లభులపై • వ్యామోహమున్ జెంది తం
దరలేకేరమియించి కొందఱని తాం • తక్లేశులన్ జేసి దు
ర్భరతన్ వర్తిలుజారనారి కపవ • ర్గబిచ్చితివద్దిరా
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 101

మ॥ కరుణాధార మదీయకాంక్ష విను ని • క్కంబోలివిన్పింతు సు
స్థిరమున్ వీతవికారమద్వయమునై • చెల్వొందునీరూపమో
హరమత్స్వాంతమునన్ లగించు విధమో • యయ్యా ప్రసాదింపవే
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 102

మ॥ హరి మార్దంగికుఁడబ్జసంభవుఁడు తా • ళాపాది వాగ్దేవిభా
స్వద్వీణాధర లక్ష్మిగాయని సురల్ • సమ్యక్క్రియాకృత్పరం
పరగా సంజలనాట్యమున్ సలుపు నీ • పాదంబులన్ వేఁడెదన్
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 103

మ॥ స్థిరసూక్ష్మంబును స్థూలమౌచుఁ గడు ను • ద్దీపించుతా నెద్ది త
త్పరమంబైన భవత్స్వరూపమును నా • భావంబునన్ సంతతం
బురుకారుణ్యముచేత నిల్పి ననుధ • న్యున్ జేయుమో దేవరా
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయ! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥ 104

మ॥ పొరపాట్లన్న క్షమింపఁగర్తవు జగ • త్పూజ్యుండవైనట్టి నీ
చరితంబున్ గణియింపనాతరమె భా • స్వత్ప్రీతి నీకిచ్చితిన్

స్వరహాయాశతకంబు చంద్రమునకు నూ • ల్పొంగన్న చందంబునన్
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయా! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥105

మ॥ స్మరగర్వాపహరా జోహారు పరమా • శ్వర్యా జోహారుర్వరా
ధరకన్యారమణా జోహారు త్రిజగ • ద్రక్షా జోహారబ్ధిభా
స్వరతూణీర జోహారటంచును నినున్ • వర్ణించెదన్ బ్రోవుమో
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయా! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥106

మ॥ కరకంఠాజ యమంగళంబు ధరరా • ట్కన్యామనోబ్జప్రభా
కర తేజా జయమంగళంబు గిరిశా • గంగాధరా కాలభా
ధరశంభో జయమంగళంబు త్రిజగ • త్కల్యాణదాయీనమో
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయా! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥107

మ॥ సిరిలేకన్ ప్రతి [illegible] ముద్రయులకా • [illegible] లేకాని (శ్రీ)
హారిస్ఫూర్తి [illegible] యాతకము • [illegible] యున్ [illegible]
పరసన్ బొందెద పీప్సితార్థములు సాం • బా సర్వకాలంబులన్
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయా! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥108

మ॥ ధరణిన్ జెల్వగు చంద్ర చంద్ర నిధి [illegible] • [illegible] ఖ్య సం
(1911)ఖ్యరిపాంగ్ బాల్యగు (శ్రీ) [illegible] • ఖ్యాబ్దంబునన్ కార్తికీ
వర రాకాతిథియందు సీశతకమున్ • భక్తిన్ సమర్పించితిన్
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయా! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥109

మ॥ ఘన [illegible] త్రిసంభవ [illegible] • [illegible] బం
ధుర [illegible] కవితా • [illegible]
సిరభాష్పు [illegible] కల్యాకాలము • [illegible] యున్
వరదా! బయ్యవరాఖ్య పూర్ణిలయా! దే • వస్తుత్యవిశ్వేశ్వరా॥110

సర్వం శ్రీవిశ్వేశ్వరార్పణమస్తు,

వ॥ పంచమా॥ అన [illegible] • [illegible] రా
[illegible] • [illegible]
[illegible] • [illegible] మే
[illegible] నార్యనుతి • వల్లు [illegible] రామునున్
[illegible] భక్తి [illegible] • [illegible] ॥

13256